ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 187 శనివారం 12-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..



# ఇలా ఆర్డినెన్స్.. అలా నోటిఫికేషన్!

## స్థానిక సమరానికి సర్కారు సన్నద్ధం.. సవరణలతో సిద్ధమైన పంచాయతీరాజ్ ఫైలు

- ఏ క్షణమైనా గవర్నర్‌కు పంపే అవకాశం.. సోమవారానికే ఆర్డినెన్స్ వచ్చే చాన్స్
- సీఎంకు బీసీ సంఘాల కృతజ్ఞతలు.. ఆర్డినెన్స్, జీవో ఒకేసారి ఇవ్వాలని విజ్ఞప్తి

**హైదరాబాద్, జూలై 11:** స్థానిక ఎన్నికలకు నగారా మోగనుంది. ఈ నెల్లోనే సాధ్యమైనంత తొందర్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. బీసీలకు 42 శాతం చొప్పున రిజర్వేషన్లు కేటాయించాలని తాజాక్యాబినెట్ సమావేశంలో నిర్ణయించిన నేపథ్యంలో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం-2018లో పలు సవరణలు చేసి, ఆర్డినెన్స్ రూపంలో గవర్నర్ ఆమోదం పొందాలని, వెను వెంటనే ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని నిర్ణయించారు. రిజర్వేషన్ల పెంపునకు సంబంధించి తెలంగాణ పంచాయతీ రాజ్ చట్టం -2018లోని సెక్షన్ 285(ఎ)లో పలు సవరణలు చేస్తూ ఫైలును రూపొందించారు. దాన్ని ఏక్షణమైనా గవర్నర్‌కు పంపే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గవర్నర్ ఆమోదిస్తే వెంటనే ఆర్డినెన్స్ జారీ అవుతుంది. సోమవారం నాటికే ఆర్డినెన్స్ వస్తుందని అంచనా వేస్తున్నారు. ఆర్డినెన్స్‌తో పాటు సవరించిన చట్టానికి అనుగుణంగా ఎన్నికల్లో రిజర్వేషన్లకు సంబంధించి ప్రత్యేక జీవోను విడుదల చేస్తారు. జీవోలో పేర్కొన్న వివరాల ప్రకారం మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు చేస్తారు. ఈ నెల 25 లోగా రిజర్వేషన్లు ఖరారు చేసి, సెప్టెంబరు 30 లోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని ఇప్పటికే హైకోర్టు సూచించింది. ఈ నేపథ్యంలోనే ఆర్డినెన్స్ వచ్చిన రోజునే జీవోను కూడా విడుదల చేయాలని సర్కారు యోచిస్తోంది. ఆ వెంటనే ఎన్నికల ప్రకటన కూడా చేయాలని భావిస్తోంది. వీటిని న్యాయస్థానాల ద్వారా అడ్డుకొనే ప్రయత్నాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి వాటిని నివారించడానికి సుప్రీంకోర్టు, హైకోర్టుల్లో కేవియట్ పిటిషన్లు వేస్తున్నారు. మొదటి దశలో మండల, జిల్లా పరిషత్ ఎన్నికలు నిర్వహించి, తరువాత దశలో సర్పంచ్ ఎన్నికలకు వెళ్లాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఎన్ని విడతల్లో నిర్వహించా లనే అంశంపై అధికారులు ఒక నివేదికను రూపొందించి నట్టు తెలిసింది. కాగా, బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంపై బీసీ సంఘాలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాయి. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య శుక్రవారం రేవంత్‌ను కలిసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆర్డినెన్స్ తో పాటు జీవోను ఒకేసారి విడుదల చేయాలని సూచించారు. న్యాయపరమైన సమస్యల గురించి కూడా చర్చించారు. కోర్టులో ఎవరైనా కేసులు వేసి, ఎన్నికల ప్రక్రియకు ఆటంకం కలిగించకుండా ముందు జాగ్రత్తగా హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో కేవియట్ పిటిషన్‌లు దాఖలు చేయాలని సూచించారు. సీఎం సానుకూలంగా స్పందించారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయం

**90% కైవసం చేసుకుంటాం: కోమటిరెడ్డి**

**కాంగ్రెస్‌తోనే న్యాయం: దామోదర**

**బీఆర్ఎస్ పాలనలో అధోగతి: జూపల్లి**



**ఆమనగల్లు, జూలై 11:** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుందని, 90 శాతం స్థానాలు కైవసం చేసుకుంటామని మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో సుపరిపాలన కొనసాగుతోందని, ప్రభుత్వ పథకాల ద్వారా ప్రజలంతా కష్టాల నుంచి వైదొలిగి సంతోషంగా ఉన్నారని చెప్పారు. రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండల కేంద్రంలో శుక్రవారం మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు పర్యటించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డిలతో కలిసి మాడ్గుల మండల కేంద్రంలో రూ.12.70 కోట్లతో నూతనంగా నిర్మించే 30 పడకల ఆస్పత్రి భవనానికి మంత్రి దామోదర శంకుస్థాపన చేశారు. ఆమనగల్లు మండలం కోనాపూర్ నుంచి మాడ్గుల మండల కేంద్రం వరకు రూ. 45 కోట్లతో చేపట్టే, మాడ్గుల నుంచి అందుగులకు రూ.30 కోట్లతో నిర్మించే బీటీ డబుల్ రోడ్డు విస్తరణ పనులకు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. 220 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను మంత్రి జూపల్లి పంపిణీ చేశారు.

## భద్రాద్రి భూముల కబ్జాపై స్పందించవా.. రామచంద్రా?

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**



**హైదరాబాద్, జూలై 11:**
భద్రాద్రి రామచంద్రస్వామి దేవస్థాన భూములు కబ్జా అవుతుండడంపై స్పందించవా..? రామచంద్రా..! అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావును బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. భద్రాచల ఆలయానికి చెందిన 889 ఎకరాల భూమి ఆంధ్రప్రదేశ్ పరిధిలో కబ్జాకు గురైతే.. బీజేపీ నేతల నుంచి ఒక్కమాట కూడా రాకపోవడం శోచనీయమని శుక్రవారం 'ఎక్స్' వేదికగా స్పందించారు. ఈ అంశంపై మాట్లాడేందుకు తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచంద్రరావుకు సమయం లేదా? లేకపోతే కేవలం రాజకీయ ప్రయోజనాలు కాపాడుకోవడం కోసమే మౌనంగా ఉంటున్నారా అని నిలదీశారు. తెలంగాణ బిడ్డల ఇంజనీరింగ్ ప్రతిభకు ఇంజనీర్ నవాబ్‌అలీ నవాబ్ జంగ్ బహదూర్ తార్కాణమని కేటీఆర్ అన్నారు. గురువారం నవాబ్ జంగ్ జయంతిని పురస్కరించుకుని తెలంగాణ నీటి పారుదల రంగానికి ఆయన అందించిన సేవలను గుర్తుచేసుకున్నారు.

## రెవెన్యూ గ్రామానికో జీపీవో

**మంత్రి పొంగులేటి**



**హైదరాబాద్, జూలై 11:**
రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేయడంలో భాగంగా ప్రతి రెవెన్యూ గ్రామానికి ఒక గ్రామ పాలనాధికారి (జీపీవో)ని నియమిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి సూచనల మేరకు రెవెన్యూ గ్రామానికి ఒక జీపీవో, మండలానికి భూ విస్తీర్ణం ఆధారంగా 4 నుంచి 6 మంది లైసెన్స్ సర్వేయర్లను నియ మించబోతున్నామని ఆయన తెలిపారు. ఈనెల 27వ తేదీన శిక్షణ పొందిన సర్వేయర్లకు రాత పరీక్ష నిర్వహిస్తామన్నారు. 28, 29 తేదీల్లో జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో ల్యాబ్ పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఆగస్టు 12వ తేదీన ఫలితాలు విడుదల చేసి, ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు 40 రోజుల పాటు శిక్షణ ఇస్తామని తెలిపారు. గత ప్రభుత్వం నక్షా లేని గ్రామాలను గాలికి వదిలేస్తే సీఎం రేవంత్ రెడ్డి చొరవతో ఆ గ్రామాలకు పరిష్కారం చూపామని మంత్రి తెలిపారు. రాష్ట్రంలో 413 గ్రామాలకు నక్షా లేదని, తొలి విడతలో 5 గ్రామాల్లో రీ సర్వే ప్రయోగాత్మకంగా చేపట్టినట్లు వివరించారు. ఈ సర్వే ఫలితాలను పరిగణనలోకి తీసుకుని మిగిలిన గ్రామాల్లోనూ రీ సర్వే నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## దళితుల రిజర్వేషన్లు 18శాతానికి పెంచేలా కృషి


**మాల మహానాడులో మంత్రి వివేక్**

ఖైరతాబాద్, జూలై 11: ఎస్సీ వర్గీకరణలోని రోస్టర్ విధానం వల్ల మాలలకు జరుగుతున్న నష్టాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్తానని కార్మికశాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. ఖైరతాబాద్ వాసవి క్లబ్‌లో శుక్రవారం జరిగిన మాల మహానాడు నాయకుల సమావేశంలో మంత్రి మాట్లాడారు. దళితుల రిజర్వేషన్లు 18శాతానికి పెంచేలా తన వంతు కృషి చేస్తానన్నారు. మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు జి.చెన్నయ్య మాట్లాడుతూ వర్గీకరణతో మాల విద్యార్థులు, నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.

# 75 ఏళ్లు పూర్తయితే దిగిపోవాల్సిందే

## ఆరెస్సెస్ అధినేత మోహన్ భాగవత్ స్పష్టీకరణ

- ఈ ఏడాది సెప్టెంబరు 17తో మోదీకి 75 ఏళ్లు
- అదే నెల 11న భాగవత్‌కూ 75 ఏళ్లు - ఇద్దరూ బ్యాగులు సర్దుకోండి.. కాంగ్రెస్ వ్యాఖ్య



**న్యూఢిల్లీ, జూలై 11:** నాయకులు 75 ఏళ్ల వయసు రాగానే పక్కకు తప్పుకోవాలంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలు మరోసారి రిటైర్మెంట్ రచ్చను రాజేశాయి. భాగవత్ ఈ వ్యాఖ్యలు ప్రధాని నరేంద్ర మోదీని ఉద్దేశించి చేశారా? లేక వచ్చే సెప్టెంబరు నాటికి 75 ఏళ్లు పూర్తిచేసుకుంటున్న తన గురించి తానే భాగవత్ ఈ ప్రకటన చేశారా? అంటూ విపక్షాలు ఆశ్చర్యపోతున్నాయి. మరోవైపు బీజేపీ, ఆర్ఎస్ఎస్ మధ్య 2024 ఎన్నికల ముందు మొదలైన ఆధిపత్య పోరు మరింత పాకాన పడిందా అనే అనుమానాలు కూడా వ్యక్తం అవుతున్నాయి. ఏమైనా జాతీయ రాజకీయ వర్గాలు, ఆర్ఎసఎస్ వ్యవహారాల పరిశీలకులు తాజా పరిమాణాలను ఆసక్తిగా గమనిస్తున్నారు. ఇంత చర్చకు కారణమైన ఘటన.. ఆర్ఎసఎస్ సిద్ధాంత కర్త మోరోపంత్ పింగ్లేకు అంకితం చేస్తూ గత బుధవారం జరిగిన పుస్తక ఆవిష్కరణ సభలో చోటుచేసుకుంది. సభలో ఆర్ఎసఎస్ చీఫ్ మోహన్ భాగవత్ మాట్లాడుతూ.. "75 ఏళ్లు ఒంటిమీదకు వచ్చి శాలువా కప్పించుకున్నామంటేనే, వయసు మీరిందని, బాధ్యతల నుంచి తప్పుకొని, మరొకరికి అవకాశం ఇవ్వాల్సిన సమయం ఆసన్నమైందని అర్థం చేసుకోవాలి' అని పింగ్లే అనేవారు" అని తెలిపారు. భాగవత్ ఈ వ్యాఖ్యలు చేసిన సమయం అనేక సందేహాలకు తావిచ్చింది. వచ్చే సెప్టెంబరు 17వ తేదీతో మోదీ, సెప్టెంబరు 11వ తేదీతో భాగవత్ 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. వీరిద్దరూ 1950 సెప్టెంబరులో ఆరు రోజుల తేడాతో జన్మించారు. దీంతో ప్రధానిగా దిగిపోవాల్సిన సమయం వచ్చేసిందని మోదీకి భాగవత్ పరోక్ష సంకేతం అందించారని విపక్షాలు వ్యాఖ్యానిస్తున్నాయి. "75 ఏళ్లు పూర్తిచేసుకున్న ఆడ్వాణీ, మురళీమనోహర్ జోషి, జస్వంత్ సింగ్‌లను బాధ్యతల నుంచి తప్పించేదాకా నరేంద్రమోదీ నిద్రపోలేదు. అదే సూత్రాన్ని ఆయన తనకు వర్తింపజేసుకుంటారా?" అని శివసేన (ఉద్ధవ్ ఠాక్రే) నేత సంజయ్ రౌత్ ప్రశ్నించారు. ప్రధానిగా తన పదేళ్లలో మోదీ నాగ్‌పూర్‌లోని ఆర్ఎసఎస్ కార్యాలయాన్ని తొలిసారి ఈ ఏడాది మార్చిలో సందర్శించినప్పుడు కూడా రౌత్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. అప్పట్లో బీజేపీ వాటిని ఖండించింది. బీజేపీ ప్రణాళికలో పదవీ విరమణకు సంబంధించిన నిబంధన లేదని, 2029 వరకు మోదీయే ప్రధానిగా ఉంటారని హోంమంత్రి అమిత్‌షా కూడా స్పష్టం చేశారు.

## ఇది జాగృతి విజయమే

**ఎమ్మెల్సీ కవిత**

**హైదరాబాద్, జూలై 11:**
బీసీ రిజర్వేషన్లపై ఆర్డినెన్స్ తెస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించడాన్ని.. జాగృతి, బీసీబిడ్డల విజయంగా భావిస్తున్నామని ఎమ్మెల్సీ కవిత పేర్కొన్నారు. శుక్రవారం తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ జాగృతి ఉద్యమాల ద్వారా ఒత్తిడి తేవడంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని తెలిపారు. ప్రభుత్వానికి నిజంగా బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలన్న చిత్తశుద్ధి ఉంటే హైకోర్టులో కేవియట్ దాఖలు చేసి ఆర్డినెన్స్ జారీ చేయించాలని డిమాండ్ చేశారు. ఈ ఆర్డినెన్సుకు గవర్నర్ ఆమోదం తెలిపి తన మర్యాదను నిలబెట్టుకోవాలన్నారు. కేంద్రం పరిధిలో ఉన్న బీసీ రిజర్వేషన్ల బిల్లును ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత కేంద్రమంత్రి బండి సంజయ్ తీసుకోవాలని ఎమ్మెల్సీ కవిత కోరారు.

## రాజాసింగ్ రాజీనామాకు బీజేపీ ఆమోదం

**పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా వ్యవహరించనందువల్లేనని వెల్లడి**

**చివరి శ్వాస దాకా హిందుత్వం కోసం పనిచేస్తా.. రాజాసింగ్ స్పష్టీకరణ**



**హైదరాబాద్ జూలై 11:** గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బీజేపీ షాక్ ఇచ్చింది. అనూహ్యంగా పది రోజుల వ్యవధిలోనే ఆయన రాజీనామాను పార్టీ జాతీయ నాయకత్వం ఆమోదించింది. గత నెల 30న ఆయన పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. నాటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అదే రోజు ఆయన రాజీనామా లేఖను జాతీయ నాయకత్వానికి నివేదించారు. "రాజీనామా లేఖలో మీరు ప్రస్తావించిన అంశాలు అసంబద్ధంగా ఉన్నాయి. పార్టీ సిద్ధాంతానికి, ప్రాథమిక సూత్రాలకు పొంతన లేకుండా ఉన్నాయి. మీ రాజీనామాను పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదేశాల మేరకు ఆమోదిస్తున్నాం" అని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్.. రాజాసింగ్‌కు లేఖ రాశారు. కాగా, పార్టీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నిక సందర్భంగా రాజాసింగ్ చేసిన విమర్శలను బీజేపీ జాతీయ నాయకత్వం సీరియస్‌గా తీసుకుంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్.రాంచందర్‌రావు ఎన్నికపై బహిరంగ విమర్శలు చేశారు. రాష్ట్ర పార్టీ ఇన్‌చార్జ్‌లు సునీల్ బన్సల్, అభయ్ పాటిల్‌తో పాటు కేంద్ర మంత్రి, రాష్ట్ర పార్టీ అధ్యక్ష ఎన్నిక రిటర్నింగ్ అధికారి శోభ కూడా రాజాసింగ్ వైఖరిని తప్పుబడుతూ జాతీయ నాయక త్వానికి అదే రోజు నివేదించారు. అప్పటికే ఒకమారు సస్పెన్షన్‌కు గురై, ఏడాది అనంతరం, తిరిగి పార్టీలోకి వచ్చిన రాజాసింగ్, ఆ తర్వాత కూడా పలుమార్లు రాష్ట్ర పార్టీ ముఖ్యులపై బహిరంగ విమర్శలు చేశారు. కేంద్ర మంత్రి, నాటి రాష్ట్రపార్టీ అధ్యక్షుడు కిషన్‌రెడ్డిపైనా ఆరోపణలు చేశారు. చివరకు పార్టీ రాష్ట్ర కార్యాలయం వేదికగా గుప్పించిన విమర్శలు, పార్టీ జాతీయ నాయకత్వం ఆయనకు షాక్ ఇచ్చేలా చేశాయి. ఆవేశంలో ఆయన రాజీనామా చేసినా.. ఆ తర్వాత పార్టీలోకి తిరిగి వచ్చేందుకు రాజాసింగ్ ప్రయత్నాలు చేసుకున్నట్లు ప్రచారం జరిగింది.

## సామాజిక న్యాయం.. కాంగ్రెస్ సిద్ధాంతం

**త్వరలో 5 లక్షల రేషన్ కార్డుల పంపిణీ**

**14న ప్రారంభించనున్న సీఎం: ఉత్తమ్**

**తిరుమలగిరి, జూలై 11:** సామాజిక న్యాయం కాంగ్రెస్ సిద్ధాంతమని, బీసీ గణన చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొనారు. అడ్లూరి లక్ష్మణ్‌కు మంత్రి వర్గంలో స్థానం కల్పించడం.. తమ పార్టీ సామాజిక న్యాయం పాటిస్తుందనడానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ బీసీ రిజర్వేషన్‌పై క్యాబినెట్ తీర్మానం చేశామన్నారు. 42శాతం బీసీ రిజర్వేషన్‌తోనే రానున్న ఎన్నికలు జరుగుతాయని స్పష్టం చేశారు. సూర్యాపేట జిల్లా తిరుమలగిరిలో 14న సీఎం పాల్గొననున్న బహిరంగ సభ ఏర్పాట్లను శుక్రవారం మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి ఉత్తమ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో కొత్తగా 5లక్షల రేషన్‌కార్డులు ఇవ్వబోతున్నామన్నారు.

# మొబైల్ అంబులెన్స్ సర్వీస్ ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్

**- జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో చర్ల మండలం పూసగుప్ప గ్రామంలో కోటి రూపాయల వ్యయంతో**

**నిర్మితమైన మొబైల్ హాస్పిటల్ అంబులెన్సు సేవలు ప్రారంభం ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్**

**- ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు,జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల జులై 11**

చర్ల మండలంలోని చత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్పలో ఈ రోజు మొబైల్ హాస్పిటల్ మరియు అంబులెన్స్ సేవలను ప్రారంభిం చడం జరిగింది.భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు తో పాటు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ లు పాల్గొన్నారు.స్పెషల్ సెంట్రల్ అసిస్టెన్స్ నిధుల ద్వారా విడుదలైన కోటి రూపాయల వ్యయంతో ఈ మొబైల్ హాస్పటల్ ను నిర్మించడం జరిగింది.చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందని భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ఈ సందర్భంగా అన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం,కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని,కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా రహదారిని మరియు ఇప్పుడు ఈ హాస్పిటల్ ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందని అన్నారు.ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు .అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయ డంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు .అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడంలో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదివాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు.రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు .సరిహద్దు చత్తీస్గఢ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం ,భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు.అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు.ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు.ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ఐపీఎస్,చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్,. శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రారంభానికి నోచుకోని ఇంటిగ్రేటెడ్ మార్కెట్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు, జులై 11**

మణుగూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ %డ% నాన్ వెజ్ మార్కెట్ భవనం పనులు 90 శాతం పూర్తయిన ప్పటికీ, చివరి దశ పనులు నిలిచిపోయాయి. దీంతో అద్యంతం ఎదురు చూసిన ప్రజలు తీవ్ర నిరాశకు గురవుతున్నారు. పిచ్చిమొక్కలతో ఆ భవనం ఇప్పుడు భూతబంగ్లాన్ని తలపిస్తుంది.

**2021లో శంకుస్థాపన .నిర్మాణం నత్తనడక**

2021లో బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.4.50 కోట్ల నిధులు మంజూరు చేసి, జూలై 9న అప్పటి శాసన సభ్యులు రేగ కాంతారావు శంకుస్థాపన చేశారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణంలో నిర్మాణానికి స్థలం కేటాయించి, ప్రారంభించిన పనులు వేగంగా సాగి స్లాబ్, అంతర్గత గదులు, ర్యాంపులు వంటి భాగాలు నిర్మించబడ్డాయి. దాదాపు 90 శాతం పనులు పూర్తయినా, మిగిలిన చివరి దశ అభివృద్ధి పనులు అనవసరంగా వాయిదా పడడంతో ఇది నిరుపయోగంగా మారిపోయింది.

**రోడ్లపైనే వ్యాపారం - జనానికి అవాంతరాలు**

ఇంటిగ్రేటెడ్ మార్కెట్ లేదు కాబట్టి, వందలాది వ్యాపారులు పట్టణంలోని ప్రధాన రహదారులపై కూరగాయలు, మాంసం, చేపలు విక్రయిస్తున్నారు. ముఖ్యంగా బస్టాండ్ నుండి పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా వ్యాపారాలు నడుస్తుండటంతో రద్దీ పెరిగి, ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. చిన్నారులు, వృద్ధులు రహదారులపై నడవడం కూడా ప్రమాదంగా మారింది.

**దుమ్ము, ధూళితో అపరిశుభ్రత**

నాన్ వెజ్ అమ్మకాల వల్ల దుమ్ము, మురుగు నీరు కలగలసి, రహదారులపై అపరిశుభ్ర వాతావరణం ఏర్పడుతోంది. పరిశుభ్రతకు భద్రత లేకుండా ఉండడంతో ప్రజారోగ్యం ప్రమాదంలో పడుతోంది. "మార్కెట్ భవనం పూర్తైతే, మేము శుభ్రంగా, నాణ్యమైన మాంసం విక్రయించగలమని" వ్యాపారులు చెబుతున్నారు.

**పూర్తి చేస్తే ప్రయోజనాలే ప్రయోజనాలు**

విక్రయదారులకు స్థిర స్థలం లభించి, జనాలకూ ఓ



రెగ్యులర్ మార్కెట్ ఏర్పడుతుంది. ట్రాఫిక్ సమస్య తగ్గి, యాక్సిడెంట్లను నివారించవచ్చు. ఇదంతా పూర్తయ్యేందుకు కొద్ది అభివృద్ధి పనులే మిగిలుండగా, అధికారుల అలసత్వం వల్ల ప్రజలకు నిత్య ఇబ్బందులు తప్పడం లేదు.

**మిగతా 10 శాతం పనులకు ఇంకా ఎంత సమయం?**

భవనం 90 శాతం పూర్తైనప్పటికీ, మిగిలిన 10 శాతం పనుల పూర్తి కోసం సంవత్సరాలుగా వేచి చూసే పరిస్థితి నెలకొంది. దీనిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలనే డిమాండ్ స్థానికుల నుంచి వ్యక్తమవుతోంది.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

**సీఎం, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేసిన నేతలు - 42% రిజర్వేషన్ల ఖరారుపై కొత్తగూడెంలో సంబరాలు**

**రైల్వేస్టేషన్ ప్రాంతంలో సంబరాలు చేసిన కాంగ్రెస్ శ్రేణులు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 11**

కొత్తగూడెం రైల్వేస్టేషన్ కూడలిలో పండగ వాతావరణం చోటుచేసుకుంది.. జై జై కాంగ్రెస్ అంటూ నినాదాలు... టపాసుల చప్పుళ్ళు ఆ ప్రాంతం మారుమ్రోగింది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తే ప్రభుత్వం నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈ సందడి కనిపించింది. కొత్తగూడెం నలుమూలల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ శ్రేణులు 42 శాతం రిజర్వేషన్ అమలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లుభట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి సహా కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రప టాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, కోనేరు పూర్ణ చందర్ రావు మాట్లాడుతూ రానున్నది బీసీల రాజ్యమేనని, బీసీలు అన్ని రంగాలలో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని, కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్ప సాహసోపేతమైన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేస్తున్నామని, సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు 42 శాతం బీసీల రిజర్వేషన్ ఒక శిలా శాసనమని అన్నారు. కులగణనపై భారత్ జోడో యాత్ర సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే నేడు కులగననణ ఆదర్శంగా నిలిచిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో బీసీ లకు ఎం చేశారో చెప్పుకోలేని కెసిఆర్ దొర కూతురు జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత బిసిల రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, లిక్కర్ స్కాంలో చిక్కుకుని జైలు పాలైన వాళ్ళు కూడా నీతులు చెబుతుంటే వినాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందని విమర్శించారు. బీసీలపై చిత్తశు ద్ధితో కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బీసీ కులగణన తదితర రిజర్వేషన్ అంశాలను పురస్కరించుకొని ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై పూర్తి చిత్తశుద్ధి ఉందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరావు, ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి, టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితర నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, ఓబీసీ సుజాత నగర్ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు తలుగు అనిల్, మసూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్ రాజు, మాధవ్ రావు, జానీభాయ్, సుందర్ లాల్ కోరి, బండ వెంకటేశ్వర్లు, మహేష్, నర్సింహా, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, జోగు రమాదేవి, ఆకునూరి సుప్రియ, కసనబోయిన గాయత్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, తాటి పవన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్, మద్దెల జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

# దంతాలపల్లి-సూర్యాపేట రోడ్డు మరమ్మత్తు చేయాలి

**బహుజన్ సమాజ్ పార్టీ డిమాండ్**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 11 2025**

బసపా మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను,దంతాలపల్లి మండల కేంద్రం నుండి సూర్యాపేట వరకు ఉన్న రహదారి తీవ్రంగా దెబ్బతిని, ప్రయాణాలకు ప్రమాదకరంగా మారిందని బహుజన్ సమాజ్ పార్టీ (బసపా) డిమాండ్ చేసింది. రోడ్డుపై ఉన్న పెద్ద గుంతల కారణంగా ఆటోలు, బస్సులు, ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని, వెంటనే ఈ గుంతలను పూడ్చి రోడ్డు మరమ్మత్తులు చేపట్టాలని బసపా నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బసపా మహబూ బాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల శ్రీను, నాయకులు గోడిశాల యేస య్యా తదితరులు పాల్గొన్నారు. ప్రమాదాలు జరగకముందే అధికారులు స్పందించి, తక్షణ చర్యలు తీసుకోవాలని వారు హెచ్చరించారు.

# భారత న్యాయ వ్యవస్థలోనే సంచలన తీర్పు

**- ఎఫ్ ఐ ఆర్ దశలోనే కేసు కొట్టేసిన తెలంగాణ హైకోర్టు**

**- న్యాయవాది బీ.వీ కార్తీక్ పై నమోదైన కేసును కొట్టేసిన హైకోర్టు**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూలై 11**

తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయ చరిత్రలోనే మొదటిసారిగా ఎఫ్ఐఆర్ దశలో ఉన్న కేసును కొట్టివేస్తూ సంచలన తీర్పును ఇచ్చింది. వివరాల్లోకెళ్తే భరణి వెంకట్ కార్తీక్ అనే న్యాయవాదిపై వివాహితైన ఒక మహిళ 20 25 ఫిబ్రవరిలో భద్రాచలం పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సదరు బీవీ కార్తీక్ పై భద్రాచలం పోలీస్ అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసినదే అట్టి కేసు ఉద్దేశపూర్వకంగా న్యాయవాదైనా కార్తీక్ పై పెట్టారని ఆరోపిస్తూ సదరు న్యాయవాది హైకోర్టును ఆశ్రయించగా బివి కార్తీక్ తరపున హైకోర్టు సీనియర్ న్యాయవాది రఘునాథ్ వాదనలు వినిపించగా పలు దఫాలుగా వాదోపవాదాలు కొనసాగిన అనంతరం సదరు మహిళ పెట్టిన కేసు తప్పుడు కేసు అని భావించి గురువారం తెలంగాణ హైకోర్టు కొట్టివేసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వర్సెస్ న్యాయవాది కార్తీక్ గా కొనసాగిన ఈ కేసు ఎఫ్ ఐ ఆర్ దశలోనే కొట్టివేసి సంచల తీర్పు ఇవ్వడంతో వ్యక్తిగత స్వార్థ ప్రయోజనాల కోసం తప్పుడు కేసులు బనాయించే వారికి గుణపాఠంగా నిలుస్తుందని ఇటువంటి కేసులలో అంతిమంగా న్యాయం గెలిచి తీరుతుందని పలువురు అభిప్రాయపడుతూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# బీసీ 42% రిజర్వేషన్లతో మండల పార్టీ కార్యాలయంలో సంబరాలు

**తెలంగాణ వ్యాప్తంగా బీసీ సంబరాలు**

**పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య**



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక జూలై 11**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం అశ్వాపురం మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవనంలో టీపీసీసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రాల్లో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో బాణాసంచార నిర్వహించి సంబరాలు నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు వెంకటరమణ, తూము వీర రాఘవులు, గాదె ప్రతాప్ రెడ్డి, గొల్లపల్లి నరేష్ కుమార్,ఎస్.కె మోసిన్, హర్ష, వేముల విజయ్, కోలా శశికాంత్,సామకూరి వెంకన్న, చెంచెల రాము, శ్రీను, రావులపల్లి నరసింహారావు,శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు

# నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన అఖిల భారత యువజన సమైక్య (AIYF ) నాయకులు

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ జూలై 11**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,సుజాతనగర్ మండల కేంద్రంలో %ూ౯ఖీ% జిల్లా కమిటీ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన కార్యక్రమంలో అఖిల భారత యువజన సమైక్య (AIYF) సుజాతనగర్ మండల కార్యదర్శి భూక్య రాజేష్ మాట్లాడుతూ కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ, దేశ సహజ వనరులను, ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వంపై నిరసనగ చేయడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించడమే లక్ష్యంగా కోడ్ లను రూపొందించిందని తెలిపారుతెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాల కాలం గడుస్తున్న తరుణంలో ఎటువంటి ఉద్యోగ నోటిఫికేషన్ విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందని, వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయకపోతే దశలవారీగా ఉద్యమానికి సిద్ధమవుతామని డిమాండ్ చేశారు%ూ౯ఖీ% సుజాతనగర్ మండల అధ్యక్షులు అజ్మీరా కళ్యాణ్,దారావత్ నరేష్, భూక్య చక్రవర్తి, భూక్య నరేష్,బానోత్ దేవేందర్, అజ్మీరా సురేష్, భూక్య గణేష్, బోడ హర్ష, బోడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు తొలగిస్తే పోయే పదవుల వల్ల

# బీసీలకు న్యాయం ఎలా జరుగుతుంది

**- అగ్రకులాలు చట్టసభలోకి.....బీసీ కులాలు స్థానిక సభకా?**

**- కాంగ్రెస్ తెచ్చిన రిజర్వేషన్ల వల్ల BC లు చట్టాలు చేయగలరా?**

**- మొదటి నుండి బీసీలను మోసం చేస్తున్న పార్టీ కాంగ్రెస్**

**- కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఒకరి తర్వాత ఒకరు బీసీలకు చేస్తున్న మోసాలపై బీఎస్పీ నేత ఈసంపల్లి ఉపేందర్ ఫైర్**

**తొలి సమయం దంతాలపల్లి జూలై 11 2025:** బిసి రిజర్వేషన్42 శాతం రిజర్వేషన్ల పై మహబూబాబాబాద్ జిల్లా అధ్యక్షులు ఈసంపల్లి ఉపేందర్ స్పందించి మాట్లాడుతూ బీసీ లకు జరుగుతున్న అన్యాలను బయటి ప్రపంచానికి తెలియజేస్తూ ,కాంగ్రెస్ పార్టీ మోసపూరిత విధానాలను ప్రశ్నించారు. ఈ రిజర్వేషన్లతో బీసీలు చట్టసభలోకి ఎలా వెళ్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీని నిలదీశారు, మీరు తెచ్చిన ఈ రిజర్వేషన్ వల్ల బీసీ సమాజం, తమ నాయకులను పార్లమెంట్, అసెంబ్లీలోకి ప్రతినిధులను ఎన్ను కోలేరని, చట్టాలు చేయలేరని తెలిపారు, చట్టాలు చేయడానికి వీలుగాని విధానాలను బీసీల ముందు బూచిగా చూపిస్తూ , మసి బూసి, మారడు కాయలు చేస్తూ, బీసీలను ప్రతినిధులు గా ఎన్నిక కాలేని రిజర్వేషన్ల వల్ల ఏం ఉపయోగం అని దుయ్యబడ్డారు, ఈ రిజర్వేషన్ల వల్ల వచ్చిన సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పిటిసి పోస్టులు, జిల్లా కలెక్టర్ తొలగిస్తే పోయే పోస్టులని, అధికారులు తొలగిస్తే పోయే పదవుల వల్ల బీసీలకు ఎలా న్యాయం జరుగుతుందో కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలపాలని డిమాండ్ చేశారు, పార్లమెంటు, అసెంబ్లీలోకి అగ్రకులాలను,



స్థానిక సంస్థల్లో బీసీల పరిమితం చేయడానికి ఎన్నికల ఎత్తుగడగా రిజర్వేషన్ తీసుకొచ్చిందని, కాంగ్రెస్ పార్టీ తీరును ఆయన ఎండ గట్టారు,బిఆర్ఎస్ బిజెపి పార్టీలు కాంగ్రెస్ తో అంతర్గతంగా కుమ్మక్కై బీసీలను నష్టపరిచే విధానాలు అవలంబిస్తున్న చేస్తున్న మాట్లాడకుండా మినుకుండిపోయారని, బీసీల అభివృద్ధి పట్ల, న్యాయబద్ధంగా రావలసిన వాటాల పట్ల మాట్లాడకుండా, ద్వందనీతిని ప్రదర్శిస్తున్నాయని విమర్శించారు, కాంగ్రెస్ పార్టీ బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరిస్తూ బీసీలను మరో మారు మోసం చేసిందని తెలిపారు, ఇప్పటికైనా బీసీలు కళ్ళు తెరిచి అగ్రకుల పార్టీల మోసాలను తిప్పికొట్టడం బిఎస్పి పార్టీతో కలిసి రావాలని పిలుపునిచ్చారు.

# ఏజన్సీలో వ్యాపారస్తుల అమానవీయ జీరో దందాను,అరికట్టాలి

**సిపిఐ( ఏం ఏల్ ) జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**



**తొలి సమయం మహబూబాబాద్ జూలై 11:** బయ్యారం,గంగారం, కొత్తగూడ తదితర మండలాల ఏజన్సీ గ్రామాలలో వడ్డీ వ్యాపారులు రైతులను నిలువు దోపిడీ చేస్తున్నారని, అమాయక ఆదివాసీ,గిరిజన రైతు కుటుంబాలను అప్పుల ఊబిలోకి దించి వారిని కోలుకోకుండా చేస్తున్నారని సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. శుక్రవారం మండలంలోని కంబాలపల్లిలో జరిగిన ఏజన్సీ రైతుల సదస్సులో ఐలయ్య ప్రసంగిస్తూ వ్యాపారుల ఆగడాలు అంతా యింతా కాదని, వీరి వలలో చిక్కిన వారు బయటకు రాలేక చివరకు ఉన్న భూములను అమ్ముకునే కాడికి నెట్టబడుతున్నారని అన్నారు. విత్తనాలను వ్యాపారులే రైతులకు సరఫరా చేస్తున్నారని,వీటికి బిల్లులు కూడా యివ్వకుండా నకిలీ విత్తనాలను రైతులకు అంటగట్టడం వలన దిగుబడి రాక రైతులు నష్టపోయినా కొనుగోలు బిల్లులు లేనందున నష్టపరిహారాన్ని అడిగే హక్కు కూడా వారికి లేకుండా పోతుందని అన్నారు. వ్యాపారులే రైతుల పాసు బుక్కులు తీసుకెళ్ళి సొసైటీనుండి ఎరువులను తెచ్చుకొని వాటిని అదే రైతులకు అదనపు ధరకు విక్రయిస్తున్నారని, పురుగు మందులకు,కలుపు మందులకు కూడా బిల్లులి వ్వటంలేదని ,వీటన్నిటికీ అధికధరలు, అపరాధ వడ్డీలు వేసుకొని రైతు పంటను వీరే తీసుకొని అందులో నుండి రికవరీ చేసుకొంటున్నారని అన్నారు.పంట దిగుబడికి ఒకటిరెండు నెలల ముందు ఇచ్చే ఎరువులకు,పురుగు మందులకు కూడా 6 నెలల వడ్డీ తీసుకొంటున్నారని, పంటకు పెట్టుబడి పెడుతున్నందున రైతు పంటను వేరే చోట అమ్మనీయకుండా బయట మార్కెట్ కంటే క్వింటాలుకు 100,200 తక్కవ రేటుకు వీరు పంటను కొంటున్నారని, అధిక వడ్డీ, అపరాధ వడ్డీతో సహా రాబట్టుకొని మిగిలిన డబ్బులను కూడా సకాలంలో యివ్వకుండా నెలల తరబడి ఆలశ్యం చేసి వారి వ్యాపారాల రొటేషన్ కు వాడుకొంటున్నారని విమర్శించారు. రైతులు బోర్ వేసుకోవాలంటే వ్యాపారస్తుడే బోరుబండిని మాట్లాడి వేయిస్తాడని, ఆబోరుకు కావాల్సిన మోటార్ ను ఆయన ఇప్పిస్తారని , వీటీ ఖర్చుకు డబల్ రేటు వేసుకొని, వాటికి వడ్డీ వేసుకొని రైతుల పంటలనుండి జమ చేసుకొంటాడని అన్నారు. యింకా కొందరు వ్యాపారులు ఖండామానుల దోపిడీకి కూడా పాల్పడుతున్నారని, వీరి దోపిడీ దందా గురించి ఎవరికైనా చెబితే వారికి పెట్టుబడి పెట్టబోమని బెదిరిస్తుంటారని, వడ్డీ వ్యాపారం ,పంటల కొనుగోలు వ్యాపారం చేస్తున్న వీరెవరికి లైసెన్సులు లేవని అన్నారు. కోట్ల రూపాయల జీరో వ్యాపార దందాకు పాల్పడుతున్న వీరి దోపిడీని ప్రభుత్వాధికారులెవరూ పట్టించుకోవటం లేదన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా అడ్డూ అదుపూ లేకుండా సాగతున్న ఈ దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. గతంలో విప్లవ పార్టీ ఆధ్వర్యంలో రద్దయిన వడ్డీ వ్యాపారుల దోపిడీ తిరిగి తలెత్తడమే కాకుండా ఏజన్సీ వాసులను పీల్చి పిప్పి చేస్తున్నదని, ఈ దోపిడీని అరికట్టడానికి ఏజన్సీ రైతాంగం ఐక్యంగా ముందుకు రావాలని కోరారు. గిరిజన ఆదివాసి రైతులను తమ కంబధ హస్తాల్లో బందించి, వారిని నిలువు దోపిడీ చేస్తున్న జీరో వ్యాపారుల దందాను అడ్డుకోవటానికి దశల వారీ ఆందోళనకు సిద్ధం కావాలని ఆయన పార్టీ శ్రేణులకు,ప్రజలకు పిలుపునిచ్చారు.పార్టీ డివిజన్ నాయకులు బానోత్ నర్సిహా అధ్యక్షతన జరిగిన ఈసదస్సులో ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు బండారి ఐలయ్య, పార్టీ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, యాకన్న, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, పూనెం బిక్షంలు ప్రసంగించారు. అనంతరం కంబాలపల్లిలో ప్రదర్శన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పార్టీ, ప్రజాసంఘాల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు,రాకేష్, గంగారపు బిక్షపతి,చింతా క్రిష్ణ, కుక్కమూడి జనార్దన్,అవిరె నారాయణ, చందు వీరన్న,శోభన్,భూక్యా రాము,బానోత్ హెూళీ,పూనెం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**ఎన్ హెచ్ ఆర్ సి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపు**

**హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామకం**




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జులై 11:** (కరీంనగర్ జిల్లా): దేశంలో ప్రతి పౌరుడు తమ హక్కులను బాధ్యతలు తెలుసుకొని అవినీతి రహిత సమాజం కోసం కృషి చేయాలని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పిలుపునిచ్చారు. కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఇమ్మడి ప్రణయ్ అధ్యక్షతన హుజురాబాద్ పట్టణంలో హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ మండల కమిటీల నియామక కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు న్యాయవాది సుంకనపల్లి రాము, రాష్ట్ర కమిటీ సభ్యులు గుర్రాల సదన్న, రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్, పరకాల సమ్మయ్య గౌడ్, జిల్లా ఉపాధ్యక్షురాలు పులుగు లతారెడ్డి తదితరులు హాజరైన ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య మాట్లాడుతూ రోజురోజుకు అవినీతి రాజ్యమేలుతుందని, దేశ సంపద, ప్రజాధనం అవినీతి అక్రమార్కుల చేతిలో దుర్వినియోగం అవుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బలమైన ప్రజా పోరాటాల ద్వారానే దేశాన్ని అవినీతిపరుల నుండి కాపాడుకోగలమని ఆయన అన్నారు. అవినీతి అక్రమార్కులను సమాజంలో దోషులుగా చూపించే కార్యచరణను జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రూపొందించిందని ఆయన పేర్కొన్నారు. అవినీతి రహిత సమాజం కోసం తమ సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల రాజేశం, పాక శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ మానవ హక్కుల ఉల్లంఘనపై స్పందించడమే కాకుండా మంచిని పెంచడం మానవత్వాన్ని పంచడం వంటి కార్యక్రమాలతో పాటు భారత రాజ్యాంగ చట్టాలను అనుసరించి పెన్ను పేపర్ ను ఉపయోగించి దేశంలో మార్పు, చైతన్యం కోసం కృషి చేస్తున్నామని అన్నారు. ఈ ప్రయత్నంలో 14 రాష్ట్ర కమిటీలు మన రాష్ట్రంలో 33 జిల్లా కమిటీల నిర్మాణం పూర్తి చేశామని వారు తెలిపారు. అనంతరం జిల్లాలోని పలు మండల కమిటీల ప్రతినిధులకు నియమక పత్రాలు అందించారు. హుజురాబాద్ మండల కమిటీఅధ్యక్షురాలుగా: తాళ్లపెల్లి దేవేంద్ర ప్రధాన కార్యదర్శిగా: సబ్బని మాధవి ఉపాధ్యక్షులుగా: జంపాల సువర్ణ, ఆకునూరి గణేష్ అధికార ప్రతినిధిగా: కొడిమ్యాల పవన్ కుమార్ హుజురాబాద్ పట్టణ అధ్యక్షురాలుగా: మల్లెల సరిత జమ్మికుంట మండల కమిటీ అధ్యక్షురాలుగా: ఇటికాల స్వరూప ప్రధాన కార్యదర్శిగా: ఆరె వసంత జమ్మికుంట పట్టణ కమిటీఅధ్యక్షురాలుగా: మధిరే హేమలత ప్రధాన కార్యదర్శిగా: గూడెపు లలిత ఉపాధ్యక్షురాలుగా: మౌనికసైదాపూర్ మండల కమిటీ అధ్యక్షురాలుగా: మూల భూలక్ష్మిఉపాధ్యక్షులుగా: తలారి రాము ప్రధాన కార్యదర్శిగా: జంగ కవితతదితరులకు నియామక పత్రాలు అందించి సంస్థ విధివిధానాలకు అనుగుణంగా కృషి చేయాలని పేద ప్రజల పక్షాన నిలబడాలని సూచించారు.

## తెలుగు మొగులయ్యను పరామర్శించిన మాజీ మంత్రివర్యులు



**తొలి సమయం శ్రీరంగాపూర్** శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామానికి చెందిన తెలుగు మొగులయ్య అపెండెక్స్ నొప్పితో బాధపడుతూ వనపర్తి సురక్ష ఆసుపత్రిలో చేరగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున మొగులయ్యను వైద్యుల సహాయంతో అపెండెక్స్ ఆపరేషన్ చేయడం జరిగింది. ఈ విషయం గ్రామ టిఆర్ఎస్ నాయకుడు తెలుగు వెంకటేష్ ద్వారా మాజీ మంత్రికి సమాచారం ఇవ్వగా తక్షణమే హాస్పిటల్కు చేరుకుని బాధితునికి మెరుగైన వైద్యం అందించాలని పార్టీ పరంగా ఆదుకుంటామని ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని ఇచ్చారు. బాధితుని పరమశించిన వారిలో వనపర్తి జిల్లా మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వెంకటాపూర్ గ్రామం మాజీ ఉపసర్పంచ్ చంద్రుడు, టిఆర్ఎస్ నాయకులు వెంకటేష్, పెద్ద బోయ తిరుపతయ్య , వనపర్తి జిల్లా నాయకులు తదితరులు పాల్గొని బాధితుని పరామర్శించారు.

## జిల్లా వ్యవహారాల ఇంచార్జి ని సన్మానించిన - మండల కాంగ్రెస్ నాయకులు





**తొలి సమయం పెబ్బేర్** నూతనంగా నియమింపబడ్డ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జి జెట్టి కుసుమ కుమారుముఖ్య అతిథులు గా నేడు వనపర్తి జిల్లా కేంద్రంలోని గెస్ట్ హౌస్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు సమావేశంలో పాల్గొని, వారిని సన్మానించిన పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకుల ం,మార్కెట్ వైస్ చైర్మన్ విజయ్ వర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు గంధం రంజిత్ కుమార్,మండల కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు యాపార్ల రాంరెడ్డి,దయాకర్ రెడ్డి,సత్యా నారాయణ రెడ్డి,మాజీ డైరెక్టర్ రాములు,మున్సిపాలిటీ 1వ వార్డ్ ఇంచార్జి రాజు, కృపాకర్ రెడ్డి,బాలరాజు యాదవ్,గంధం ఉత్తమ్ కుమార్,తదితరులు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఆండగా ఉంటానని హమి ఇచ్చి,**

**భాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 11.** ఇల్లందు మండలం బొజ్జాయి గూడెం గ్రామ పంచాయితికొల్లాపురం గ్రామం కు చెందిన చీమల ప్రవీణ్ కుమార్ గత కొద్ధి రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,అండగా ఉంటానని హమి ఇచ్చి,అధే గ్రామంకు చెందిన కోరం వంశీ కొద్ధి రోజుల క్రితం మరణించిగా ఈరోజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హమి ఇచ్చిన ఇల్లందు నియోజకవర్గం శాసన సభ్యులు కోరం కనకయ్య .వారి వెంట ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ,మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,మాజీ సర్పంచ్ లు చీమల వెంకటేశ్వర్లు,తాటి పద్మ,పాయం స్వాతి,ఇల్లందు నియోజకవర్గం యూత్ ఉఫాధ్యక్షులు ఈసం లక్ష్మణ్,దండుగుల శివ,బండి ఆనంద్,ప్రసన్న కుమార్ యాదవ్,చీమల కుమారి,చీమల గొపాల్,మండల వెంకన్న తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాలకు అవకాశం కల్పించడమే ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే కోరం కనకయ్య.**



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 11.** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే విధంగా ప్రభుత్వం కృషి చేయడం అభినందనీయమని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తెలిపారు..ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించగా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా రాజకీయాల్లో అవకాశం కల్పించేలా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు జరిగేలా చర్యలు తీసుకోవడం అందరం గర్వించదగ్గ విషయం అన్నారు.

## ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాలకు కాయ కల్ప అవార్డు

**రాష్ట్రస్థాయిలో 31వ స్థానం.**

**వైద్యులను, సిబ్బందిని, అభినందించిన జిల్లా కలెక్టర్ . డీ సి హెచ్ ఎస్.**




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 11.**
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నిర్వహించిన కాయకల్ప అవార్డు ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు వచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా 48 ఏరియా వైద్యశాలలను ఎంపీగా చేయగా 31వ స్థానంలో ఇల్లందు ఏరియా ప్రభుత్వ వైద్యశాల నిలిచింది. అవార్డుతో పాటు రూపాయలు నగదు ప్రోత్సాహకంగా అందజేశారు. ఈ నగదు తో వైద్య పరికరాలు ఇతర సదుపాయాలు సమకూర్చుకునే వెసులుబాటు ఉంటుంది. ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సహకారంతో ప్రత్యేక శ్రద్ధ వైద్యశాల సూపరిండెంట్ హర్షవర్ధన్, ఆర్ ఎం ఎస్ రామ్ నివాస్ నాయక్ ఆధ్వర్యంలో ఇల్లందు ప్రభుత్వ వైద్యశాలకు అవార్డు రావడం పట్ల సిబ్బంది ప్రజలు హర్షం వ్యక్తం చేశారు, అవార్డు వైద్యశాలకు రావడం పట్ల డి సి హెచ్ ఎస్, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే కోరం కనకయ్య, వైద్యశాల వైద్యులను, సిబ్బందిని అభినందించారు.

## బిల్డింగ్ కార్మికుడి మృతికి నివాళులు అర్పించిన సిపిఎం పార్టీ, సీఐటీయు నేతలు



**తొలి సమయం, ఇల్లందు.జూలై, 11.**
స్థానిక ఇందిరానగర్ లో నివాసముంటున్న బిల్డింగ్ వర్కర్ పంతగాని రమేష్ వయసు 49 అనారోగ్యం తో మృతి చెందారు.ఆయనకు భార్య ఒక కొడుకు, కూతురు ఉన్నారు. ఆయన మరణ వార్త తెలిసి సీపీఎం పార్టీ మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ కుమార్, స్థానిక పార్టీ శాఖా కార్యదర్శి కొడెం బోస్, సిఐటీయూ నాయకులు అబ్దుల్ నబీ తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు కామ నాగరాజు, జాకోబు, ఈర కృష్ణ, సుధీర్, రాజు తదితరులు పాల్గొనని నివాళులు అర్పించినారు రమేష్ మృతికి సంతాపం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ మృతుడి కుటుంబానికి వెల్ఫేర్ బోర్డు నుండి ఆర్థిక సహాయం అందించాలని వారు కోరారు. వారి కుటుంబానికి సీఐటీయూ ఎల్లవేళలా అండగా ఉంటుందని వారు తెలిపారు.

## వెంగళరావునగర్‌లో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝూన్సీ రెడ్డి

**తొలి సమయం తొర్రూరు జూలై 11**



హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని యూసఫ్‌గూడా వెంగళరావునగర్‌లో పలు అభివృద్ధి కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమ య్యాయి. ఈ కార్యక్రమాలలో రాష్ట్ర మంత్రులు తమల నాగేశ్వరరావు వివేక్ వెంకటస్వామి గారు, మరియు శ్రీ పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. .వారితో పాటు హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి కూడా హాజరయ్యారు. ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో సికింద్రాబాద్ పార్లమెంట్ ఇన్చార్జ్, టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝూన్సీ రాజేందర్ రెడ్డి హాజరుద్దీన్ పాల్గొన్నారు..ప్రాంత అభివృద్ధి కోసం చేపడుతున్న ఈ కార్యక్రమాలు ప్రజల్లో విశేష ఉత్సాహాన్ని కలిగించాయి. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, అభివృద్ధి ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు..

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**మండల విద్యాశాఖ అధికారి మహంకాళి బుచ్చయ్య**

**తొలి సమయం తొర్రూరు జూలై 11**



తొర్రూరు మండలంలోని ప్రాథమిక పాఠశాల ( హరిజన కాలనీ) వెల్లికట్ల, ప్రాథమిక పాఠశాల వెల్లికట్ల, ఉన్నత పాఠశాల వెలికట్ల మరియు పెద్దమంగ్యా తండా ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు.మధ్యాహ్న భోజనం అమలుతీరును పరిశీలించారు.విద్యార్థుల నమోదును పెంచడానికి చర్యలు తీసుకోవాలని సూచించారు.విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు పాఠశాలల సందర్శన లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పోగు శ్రీను బాబు, ఉమాదేవి బంధు యాకయ్య,మాలతి,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సి ఆర్ పి భాస్కర్ పాల్గొన్నారు

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సమ్మె రోజునునో వర్క్ నో పేగా ప రిగణించాలి

**బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్.**




**తొలి సమయం, ఇల్లందు.జూలై, 11.**
ఎఐటియుసి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ లొ జరిగింది.ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణి లొ ఈనెల 9 తారీఖున జరిగిన దేశవ్యాపిత సమ్మె లో భాగంగా ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు మరియు కన్విన్స్ డ్రైవర్స్ ఇతర విభాగాల్లో పని చేసె కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ప్రకారం 7.3, సెక్షన్ కింద సార్వత్రిక సమ్మె నోటీసు ముందుగా ఇవ్వడం జరిగిందని సమ్మెకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేక చర్చలు జరగని కారణంగా సమ్మె అనివార్యమైనదని వారు అన్నారు సింగరేణిలో అనేక దఫాలుగా ఆర్థికపరమైన ఉద్యోగ భద్రత కోసం పలు రకాల హక్కుల కోసం సమ్మె లు జరిగిన కాలంలో యజమాన్యం యూనియన్ల అభ్యర్థన మేరకు సమ్మె కాలాన్ని నో వర్క్ –నో పే క్రింద ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాలు ఉన్నవని వారు గుర్తు చేశారు కనుక ది 9 –7–2025 న జరిగిన దేశవాహిత సార్వత్రిక సమ్మె లో పాల్గొన్న కార్మికులందరికీ నో వర్క్ నో పే పరిగణించ గలరని వారు యాజమాన్యం ను డిమాండ్ చెశారు ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ ,బంధం నాగయ్య, జంగంపల్లి మోజేష్ బజార్ ఆంజనేయులు గౌడ్, వడ్లకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

## జులై 13న జరుగు వికలాంగుల జిల్లా మహా గర్జనను విజయవంతం చేయాలి

**మందకృష్ణ మాదిగ రాక**

**తొలి సమయం నెల్లికదురు జూలై 12:**
స్థానిక ఆర్‌బి గెస్ట్ హౌస్ లో పత్రిక విలేకరుల సమావేశంలో వి హెచ్ పి యెస్ మహబూబాబాద్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెడుపాక లక్ష్మణ్ అధ్యక్షతన నిర్వహించారుఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి, నెల్లికుదురు మండల ఇన్చార్జి పోలేపాక ప్రవీణ్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు తమ మేనిఫెస్టోలో పెట్టిన వికలాంగుల హామీలను వెంటనే అమలు చేయాలన్నారు వృద్ధులు వితంతువులకు పెన్షన్ 2000 నుండి 4000 కి, అదేవిధంగా వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని డిమాండ్ చేస్తూ పద్మశ్రీమందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పడి నటువంటి వికలాంగుల హక్కుల పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి 25 అంశాలను తెలియజేయడం వీటి గురించి వికలాం గులకు సంబంధించిన శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కలవడం జరిగింది అన్నారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వికలాంగుల సమస్యలను ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చి పరిష్కరించాలని తెలియజేస్తూ ఆగస్టు 13న జరిగే వికలాంగుల మహాగర్జనను విజయవంతం చేయడం కోసం జరుగుతున్న టువంటి మహబూ బాబాద్ జిల్లా సన్నాక సదస్సును జయప్రదం చేయడం కోసం మండలంలోని వృద్ధులు ,వితంతువులు, వికలాంగులు మరియు ఇతర పెన్షన్ దారులు భారీగా తరలిరావాలని తెలియజేశారు.ఈ సమావేశంలో ఎం ఎస్ పి సీనియర్ నాయకులు



బిర్రు యకయ్య మాదిగ, ఎమ్మార్పీయెస్ అధ్యక్షుడుతుళ్ళ వెంకన్న మాదిగ వి హెచ్ పి యెస్ నాయకులు హెచ్చు వెంకన్న ముష్పట్ల జ్యోతి, పిడుగు హైమ, జక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మార్పీఎస్ నాయకులు చెడుపాకు వెంకన్న, హెచ్చు అశోక్ ,గాదె ప్రభాకర్, తూళ్ళ చిన్న వెంకన్న ,హెచ్చు సైదులు, తుళ్ళ ప్రమోద్, బొల్లంపల్లి వెంకన్న విస్సంపల్లి సైదులు తదితరులు పాల్గొన్నారు

## కల్తీ కల్లుకు పాల్పడిన వారిపై చర్య తీసుకోవాలి

**మృతులకు నష్టపరిహారం ఇవ్వాలి - కల్లుగీత కార్మిక సంఘం**




**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ జులై 11:**
మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని కూకట్ పల్లి లో ( హైదర్ గూడ, షంషీగూడ ఇందిరానగర్, కల్లు డిపోలు )కల్లు తాగి 6 గురు చనిపోయారు. మరి కొంతమంది అస్వస్థకు గురయ్యారు. కల్లులో కల్తీ చేయడం వలన ఈ దుర్ఘటన జరిగిందని ప్రాథమిక సమాచారం ప్రకారం తెలుస్తోంది. ఇదే నిజమైతే కల్తీ కి పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలి. గ్రామీణ ప్రాంతంలోని గీత కార్మికులు స్వచ్ఛమైన ప్రకృతి పానీయాన్ని ప్రజలకు అందిస్తున్నారు. ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని డాక్టర్లు, సైంటిస్టులు చెబుతున్నారు. ఇలాంటి తరుణంలో కొంతమంది వ్యాపారులు కల్తీ కల్లు కు పాల్పడడం వలన వాస్తవ గీత కార్మికులకునష్టం కలుగుతుంది. అందుకని సంబంధిత అధికారులు కల్తీ జరగకుండా చూడాలి. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం ఇప్పించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తుందనిమేకపోతుల వెంకటరమణ బెల్లంకొండ వెంకటేశ్వర్లు. రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు అన్నారు

## జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి,కార్యాలయం హన్మకొండ

**తొలి సమయం వరంగల్ జూలై 11**
అర్హులైన దంపతులకు తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కలిగించాలి డాక్టర్ ఏ .అప్పయ్య జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ఈరోజు ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి హనుమ కొండ సమావేశ మందిరంలో డాక్టర్ మంజుల గారు ప్రోగ్రాం అధికారి మాతా శిశు సంక్షేమం గారి అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి డాక్టర్ ఏ అప్పయ్య మరియు సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య గారు మాట్లాడుతూ ప్రపంచ జనాభా 820 కోట్లు ఉండగా అందులో 146 కోట్ల జనాభాతో మన భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉందని , ఈ సంవత్సరం థీమ్ "ప్రణాళిక బద్ధమైన మాతృత్వం కోసం గర్భధారణల మధ్య ఆరోగ్యకరమైన సమయం అంతరం"మరియు నినాదం"శ ారీరకంగా మానసికంగా సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరైన సమయం"లకు అనుగుణంగా వైద్య ఆరోగ్య సిబ్బంది ఇతర ప్రభుత్వ విభాగాల వారితో సమన్వయంతో పని చేస్తూ బాల్య వివాహాల నియంత్రణ, శారీరకంగా మరియు మానసికంగా సంసిద్ధంగా ఉన్నప్పుడే గర్భధారణ గురించి ఆలోచించడం, కొత్తగా పెళ్లయిన దంపతులకు అలాగే మొదటి సంతానం కలిగి ఉన్న దంపతులకు కాన్పుల మధ్య 2-3 సంవత్సరముల వ్యవధి గురించి అందుకోసం అందుబాటులో ఉన్న వివిధ పద్ధతులను అవగాహన కలిగించాలని అనుమకొండ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏ అప్పయ్య గారు సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో సగటు సంతానోత్పత్తి రేటు కూడా 1.6 కు చేరుకున్నామని, చాలామంది దంపతులు ఒక్కరు లేదా ఇద్దరు పిల్లలకు పరిమితం అవుతున్నారని వారికి పూర్తి ఆరోగ్య రక్షణ కల్పించాల్సిన బాధ్యత మనందరికీ



ఉందన్నారు.ప్రసూతి ఆస్పత్రి సూపర్ ఇంటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి గారు మాట్లాడుతూ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలు మరియు ప్రభుత్వ ఆసుపత్రులలో యుక్త వయసులో పిల్లల నుండి వివాహితులకు గర్భిణీ స్త్రీలకు, అన్ని రకములైన కౌన్సిలింగ్ , పరీక్షలు ,ప్రసవం, ప్రసవానంతర సేవలు మరియు తాత్కాలిక, శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు అందుబాటులో ఉన్నాయని వీటిని ప్రజలు,వినియోగి ంచుకోవాల న్నారు. ప్రసవం అయిన తరువాత ఆసుపత్రిలో ఉన్నప్పుడే పి పి ఐయూసీడీని కాన్పుల మధ్య వ్యవధి కొరకు అమర్చే వీలు ఉందన్నారు. అనంతరం కాన్పుల మధ్య ఎవరి కోసం అంతర ఇంజక్షన్లు వాడుతున్న శ్రీమతి. జి శైలజ,గారిని సన్మానించి వెయ్యి రూపాయల నగదు ప్రోత్సాహం అందించడం జరిగింది.కుటుంబ నియంత్రణలో విశిష్టమైన సేవలందించిన ,అలాగే కోతకుట్టులేని ఆపరేషన్లు నిర్వహిస్తున్న డాక్టర్ ఎండి యాకుబ్ పాషా గారిని, టి విమల నర్సింగ్ ఆఫీసర్,హెల్త్ సూపర్వైజర్ కుమారస్వామి , ఏఎన్ఎం రజిత, టి రమ ఆశ కార్యకర్త లను ఘనంగా సత్కరించి మెమొంటో మరియు సర్టిఫికెట్లను ప్రధానం చేయడం జరిగింది. అంతకుముందు ప్రభుత్వ ఆసుపత్రి నుండి పట్టణ కుటుంబ సంక్షేమ కేంద్రం, పోచమ్మ కుంట పెద్దమ్మ గడ్డ పట్టణ ఆరోగ్య కేంద్రాల వైద్య సిబ్బంది సెంట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులతో నిర్వహించిన జనాభా ర్యాలీని డిఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య గారు జెండా ఊపి ప్రారంభించారు. ప్రధాన రోడ్డుపై మానవహారం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో జీఎంహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి,అడిషనల్ డిఎంహెచ్వో డాక్టర్ టి మదన్మోహన్రావు, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ విజయకుమార్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ మహేందర్, జిల్లా టీబీ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు ,మాతా శిశు సంక్షేమం ప్రోగ్రాం అధికారి డాక్టర్ మంజుల ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డాక్టర్ ఇక్తెదర్ అహ్మద్, వైద్యాధికారి డాక్టర్ గీత జిల్లా మాస్ మీడియా అధికారి వి అశోక్ రెడ్డి, హెల్త్ ఎడ్యుకేషన్ అధికారులు శ్రీ చంద్రశేఖర్, ఎస్ శ్రీనివాస్, కమ్యూనిటీ హెల్త్ అధికారులు నెహ్రూ చంద్ మాధవరెడ్డి %ఎజూ% రాజేశ్వర్ రెడ్డి , ఖాదర్ అబ్బాస్, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ అధికారులు రామేశ్వరి ,లీలా, సురేఖ,.హెల్త్ సూపర్వైజర్లు బజిలీస్ అమ్మ రమేష్ , విప్లవ్ కుమార్,రాజేష్, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సరిత కిరణ్మయి, ఏఎన్ఎంలు ,హెల్త్ అసిస్టెంట్లు ,ఆశలు , సెయింట్ ఆన్స్ నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి హనుమకొండఅన్ని పత్రికలలో ప్రచురణార్థం జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి గారి ద్వారా సమర్పించనైనది

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101

# నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

**- హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ స్థాయిలో**

**- ఇందిరమ్మ ఇండ్లు, రెండు పడకల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ, భద్రకాళి చెరువు పూడికతీత పనుల పై ఎమ్మెల్యే సమీక్ష**



**తొలి సమయం వరంగల్ జూలై 11**

హనుమకొండ నియోజకవర్గంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో వరంగల్ పశ్చిమ నియోజక వర్గ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్లు,రెండు పడక గదుల ఇళ్లు, కాజీపేట ఆర్వోబీ నిర్మాణ పనుల పురోగతి, భద్రకాళి చెరువు పూడికతీత పనులపై జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి లతో కలిసి రెవెన్యూ, మున్సిపల్,గృహ నిర్మాణ,ఆర్ అండ్ బీ,సాగు నీటిపారుదల శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కాజీపేట ఆర్వోబీ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. పనులు ఆలస్యం కాకుండా వేగంగా చేపట్టాలన్నారు. అధికారులు, గుత్తేదారు సంస్థ సమన్వయంతో పనులు పూర్తిచేయాలన్నారు. నియోజకవర్గంలో రెండు పడక గదుల ఇళ్లు, ఇందిరమ్మ ఇండ్ల కు సంబంధించిన వివరాలను, ఇప్పటివరకు వాటి పురోగతిపై కలెక్టర్ అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనుల గురించి సాగునీటిపారుదల శాఖ అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హౌసింగ్ పిడి రవీందర్, ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్, హనుమకొండ కాజీపేట తహసీల్దారులు రవీందర్ రెడ్డి, భావు సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ టీబీ, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రులను సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్

**తొలి సమయం వరంగల్ జూలై 11**

హనుమకొండ టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీబీ వ్యాధికి ఎక్కువగా గురయ్యే అవకాశం ఉన్న ప్రజలకు నిర్వహిస్తున్నటు వంటి పరీక్షలలో భాగంగా ప్రస్తుతం నిర్వహిస్తున్న ఎక్స్ రే పరీక్షల తీరును అలాగే ఇంకా ఎక్కువ మందికి ఎక్స్ రే పరీక్షలు నిర్వహించేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించేందుకు హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ శుక్రవారం సాయంత్రం ప్రభుత్వ టీబీ హాస్పిటల్ ను సందర్శించారు. ఆసుపత్రిలో ప్రతిరోజు ఎన్ని ఎక్స్ రే లు తీస్తున్నారు, ఇంకా ఎక్కువ చేయడానికి అవకాశం ఉందా, ఇప్పటివరకు ఎన్ని ఎక్స్ రే లు తీశారని అని జిల్లా కలెక్టర్ ప్రశ్నించగా ప్రస్తుతం 30 నుంచి 40 వరకూ తీస్తున్నామని, ఇప్పటివరకు 220 తీశామని 90 నుండి 100 వరకు తీసే అవకాశం ఉందని కానీ ఒక్కరే రేడియోగ్రాఫర్ అందుబాటులో ఉన్నారని టీబీ ఆస్పత్రి సూపరిం టెండెంట్ తెలుపగా , పీహెచ్సీలలో ఎక్కడైనా రేడియోగ్రాఫర్ ఉన్నట్లయితే టీబీ ఆసుపత్రికి డిప్యూటీ చేయాలని డిఎం ంహెచ్ఓని ఆదేశించారు. ఆసుపత్రిలోని ఓపి విభాగాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు .అనంతరం ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిలో ఉన్న దయాగ్నొస్టిక్ విభాగాన్ని సందర్శించి అక్కడ ఉన్న ఎక్స్ రే మిషను ,అలాగే రోజువారి సామర్థ్యాన్ని ,అందుబాటులో ఉన్న టెక్నీషియన్స్ వివరాలను అడిగి తెలుసుకున్నారు .ప్రస్తుతం టీబీ చికిత్స పొందుతున్నటువంటి వ్యాధిగ్రస్తులందరికీ ముందుగా ఒక నెల పోషకాహార కిట్ అందించాలని , మిగతా చికిత్స కాలంలో కూడా వారికి పోషకాహార కిట్ అందించే దిశగా ప్రయత్నం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఏ అప్పయ్య ,టీబీ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సునీత, ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు ,టీహబ్ మేనేజర్ కౌముది, తదితరులు పాల్గొన్నారు



## అన్ని ప్రజల సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన అందరికీ అభివృద్ధి చేస్తా

**18 నెలల్లో 4 వ డివిజన్ లోనె సుమారు 4 .5 కోట్ల మేర నిధులు కేటాయించినం**

**4వ డివిజన్ లో సీసీ రోడ్డు మరియు సైడ్ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని**

**తొలి సమయం వరంగల్ జూలై 11**



ప్రజా పాలనలో భాగంగా గెలిచిన నాటి నుంచి ప్రతి రోజు రెండు డివిజన్ లలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు శుక్రవారం రోజున 4 వ డివిజన్ లోని జ్యోతి బసు నగర్ లో రూ. 25 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును మరియు అక్షర కాలనీలో కాలనీ నుంచి ప్రధాన రోడ్డు వరకు రూ. 49. 90 లతో రోడ్డు నూతన సీసీ రోడ్డు పనులను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు .ప్రారంభించిన రోడ్డులో పర్యటిస్తూ ప్రజలతో మాట్లాడారు. అనంతరం ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ: ప్రజల సమస్యలు తెలుసుకొని పరిష్కారమే లక్ష్యం ప్రభుత్వం మేము పనిచేస్తున్నాం ..GWMC,KUDA సహకారంతో అన్ని కాలనీల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. శంకుస్థాపన చేసిన అనతికాలంలో పనులు ప్రారంభం చేసేలా చిత్త శుద్ధితో పనిచేస్తున్నాం. కేవలం గడిచిన 18 నెలల్లో ఒక్క 4 వ డివిజన్ లలో 4.50 కోట్లు కేటాయించినం. విషయ పరిజ్ఞానం లేని వాళ్ళు అక్కడక్కడ మాట్లాడుతున్నారు. అన్ని డివిజన్ లలో మాపై నమ్మకంతో ఓటు వేశారు అభివృద్ధి లో పార్టీలకు అతీతంగా అందరూ భాగస్వాములు కావాలనే ఉద్దేశ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నిధులను మంజూరు చేయడం జరిగింది. ఆదారాలతో అన్ని మీడియా ముందు ఉంచుతా .గతంలో ఉన్న కాంగ్రెస్ కార్పొరేటర్లకు పార్టీని చూసి నిధులు కేటాయించలేదు. మేము ప్రజల అభివృద్ధి ముఖ్యమని బీజేపీ,బి ఆర్ ఎస్ కార్పొరేటర్ల వార్డులలో సమాన నిధులు కేటాయించినం. కార్పొరేషన్ సమావేశంలో ప్రజల సమస్యలపై పోరాడకుండా రాజకీయ ప్రయోజనాల కోసం కొద్దిమంది మాత్రమే బైకాట్ చేసి వెళ్లారు. మాకు పూర్తి స్థాయి చిత్తశుద్ధి ఉంది. మీరు కావాలంటే సూత్రప్రాయమైన సూచనలు ,సలహాలు ఇవ్వండి కానీ ప్రతి అంశంపై రాజకీయ ప్రయోజనం చూడకండి.

## అధిక జనాభాతో అభివృద్ధికి ఆటంకం కలుగుతుంది

**జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వరంగల్ కలెక్టరేట్ లో శుక్రవారం**

**కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమం జరిగింది**




**తొలి సమయం వరంగల్ జూలై 11**

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూపెరుగుతున్న జనాభా అనర్థాలకు కారణం అవుతుందన్నారు. ఈమేరకు జనాభా నియంత్రణ అవశ్యకతను ప్రజలకు వివరించాలన్నారు. జనాభా నియంత్రణ అదుపులో ఉండాలని, లేనిచో భావితరాలకు మౌలిక వసతులు, ఆరోగ్య రంగంపై ఒత్తిడి, విద్యా వనరులపై ప్రభావము,ఉద్యోగ అవకాశాల కొరత ,లింగ అసమానతలు, సామాజిక వ్యత్యాసాలు వస్తాయని,వనరులు సరిపోక సమస్యలు ఉద్భవిస్తాయని అన్నారు. జనాభాను నియంత్రణలో ఉంచడానికి బాలికల విద్యను ప్రోత్సహిం చాలని, బాల్య వివాహాలను నిర్మూలించాలని ,గర్భ నిరోధక పద్ధతులపై అవగాహన కల్పించాలని ,ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించాలని, సామాజిక అభిప్రాయాలను మార్చడానికి విస్తృత ప్రచారం చేయాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖతో పాటు వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజలలో జనాభా పెరుగుదల వలన వచ్చు సమస్యల పైన అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సందర్భంగా జనాభా నియంత్రణలో కృషిచేసిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిని సన్మానించడం, కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు వెయ్యి రూపాయల ప్రోత్సాహక బహుమతి కలెక్టర్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం జనాభా పెరుగుదలను అరికట్టడానికి ప్రజల్లో అవగాహన కల్పనకు రూపొందించిన కరపత్రాలను కలెక్టర్ ఆవిష్కరి ంచారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ఈ సంవత్సరం థీమ్ “శరీరము మరియు మనసు సిద్ధంగా ఉన్నప్పుడే తల్లి కావడానికి సరి అయిన సమయం” పురస్కరించుకొని ఎంజీఎం వరంగల్ నర్సింగ్ స్కూల్ వద్ద నుండి ఎంజీఎం సర్కిల్ వరకు నర్సింగ్ విద్యార్థులు ,వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది ద్వారా ర్యాలీ నిర్వహించడం జరిగింది. డాక్టర్ బి సాంబశివరావు వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ ప్రపంచ జనాభా దినోత్సవం జరుపుకోవడం 1989 జులై 11న మొదలైనదని తెలిపినారు. ప్రపంచంలో ఇండియాలోనే జనాభా మొదటి స్థానంలో చేరుకున్నది, దానిని నియంత్రించడానికి వైద్య ఆరోగ్యశాఖ ప్రజలలో తాత్కాలికమైన , శాశ్వతమైన కుటుంబ నియంత్రణ పద్ధతులపై అవగాహన కల్పిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిఆర్వో విజయలక్ష్మి, డిప్యూటీ డిఎంహెచ్వోలు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య ఆర్ఎంఓ డాక్టర్ శశి కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ ఆచార్య , డాక్టర్ విజయకుమార్ ,డాక్టర్ మోహన్ సింగ్, వైద్యాధికారులు ఆరోగ్యశాఖ సిబ్బంది, నర్సింగ్ కాలేజ్ సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## కోటి మంది మహిళలను కోటీశ్వరులని చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం

**మహిళా స్వయం ఉపాధి సంఘాలకు రెండు కోట్ల నలభై లక్షల చెక్కు అందజేసిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**



**తొలి సమయం వరంగల్ జూలై 11**

కాజీపేట్ ఫాతిమానగర్లోని బాలవికాస భవనంలో మెప్మా ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అదితిగా పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హజరైయ్యారు,ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చెయ్యడమే ప్రజా ప్రభుత్వం యొక్క లక్ష్యం అని ప్రభుత్వం మహిళా సాధికారాతకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారురెండు కోట్ల నలభై లక్షలు చెక్కును స్వయం ఉపాధిత సంఘాలకు అందజేయ్యడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. యూనియన్ బ్యాంకు వారు ముందుకొచ్చి ఇలాంటి మంచి కార్యక్రమాలకు, సహకారాన్నందించినందుకు వారిని అభినదించారు,ప్రజా పాలనలో ప్రతి మహిళా ఒక ఇందిరా గాంధీ లాంటి శక్తివంతమైన మహిళగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, వరంగల్ నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్ పై,స్థానిక కార్పొరేటర్లు ,మానసరాంప్రసాద్,సర్తాజ్ బేగం ,విజయశ్రీ రజలి మరియు యూనియన్ బ్యాంకు అధికారులు, మెప్మా అధికారులు, మహిళా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ కార్యక్రమానికి గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆహ్వానం



**తొలి సమయం వరంగల్ జూలై 11**

వరంగల్ జూలై 19న జరగనున్న నేషనల్ హ్యూమన్ రైట్స్ ఫెడరేషన్ కార్యక్రమానికి ఆహ్వానం మేరకు గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరిని హ్యూమన్ రైట్స్ సభ్యులు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా దామర కర్ణ, మహారాజు, అంజలి, కె. సత్య, బి. సప్న, పి. శైలజ, జోత్స్న తదితర సభ్యులు ఆయనను కలిసి కార్యక్రమానికి హాజరుకావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేశారు.

## ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్ర స్థాయి సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య




**తొలి సమయం వరంగల్ జూలై 11**

కాకతీయ మెడికల్ కాలేజీలో ఫోరెన్సిక్ అండ్ టాక్సికాలజీ వైద్యుల రాష్ట్రస్థాయి రెండు రోజుల సదస్సుకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ మెడికల్ విభాగంలో ఫోరెన్సిక్, పాథాలజీ వైద్యులు కీలక పాత్ర పోషిస్తారని ఎంపీ డా. కడియం కావ్య అన్నారు. నేర విచారణలో ఫోరెన్సిక్ ఆధారాల ప్రధానమని తెలిపారు. వైద్యపరమైన ఆధారాలను విశ్లేషించడంతో పాటు న్యాయ ప్రక్రియలో ఫోరెన్సిక్ వైద్యులు సహాయం చేస్తారని పేర్కొన్నారు. అనుమానాస్పద మరణాలు, హత్యలు,ప్రమాదాలు, ఆత్మహత్యల వంటి సందర్భాల్లో ఫోరెన్సిక్ వైద్యులు పాత్ర గొప్పదని అన్నారు. ఫోరెన్సిక్ వైద్యుల సమస్యలను పార్లమెంట్ వేదికగా పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ప్రతి ఏడాది ఫోరెన్సిక్ స్టేట్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని తద్వారా ఏమైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించు కోవచ్చని ఎంపీ తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి వి.బి. నిర్మల గీతాంబ, కేఎంసి ప్రిన్సిపల్ సంధ్య , ఫోరెన్సిక్ వైద్యుల రాష్ట్ర అధ్యక్షులు అభిజిత్ సుబేదా,ఉస్మానియా హెచ్ ఓ డి శ్రీధరాచారి, గాంధీ హెచ్ ఓ డి కృపా సింగ్, ఇతర ఫోరెన్సిక్ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం



**తొలిసమయం, సుజాతనగర్, జులై 11 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజని గరీబ్ పేట కాంగ్రెస్ నాయకులు అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ఆర్డినేన్స్ తెచ్చేలా క్యాబినెట్‌లో ఆమోదం తెలిపిన సీఎం, మంత్రులకు ధన్యవాదాలు తెలుపుతూ సుజాతనగర్ మండలం, గరీబ్ పేట గ్రామంలో సంబరాలు జరుపుకున్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఉప డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, పొన్నం ప్రభాకర్, ఎంపి ఆర్ఆర్ఆర్, పీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, లతో పాటు కాంగ్రెస్ జాతీయ నాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ధి పొందుతారన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు రెడ్డి బోయిన వెంకన్న, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షుడు కరీమ్ పాషా, సుజాతనగర్ మండల ఓబిసి అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, సోషల్ మీడియా కన్వీనర్ బైరెల్లి వీరభద్రం, వార్డ్ నెంబర్ పెద్ద వెంకన్న, కట్టబోయిన లింగమల్లు , బొమ్మన బోయిన సైదులు, కసనబోయిన శ్రీను, మాజీ సర్పంచ్ రాములు, యువ యువజన నాయకుల యూత్ జిల్లా జనరల్ సెక్రటరీ రాము, బి. ఉపేందర్, కే.వెంకటేష్, బీరెల్లి మధు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్



**తొలిసమయం కొత్తగూడ,జూలై 11** నిరుపేదల సొంతింటి కల సాకారం చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బిట్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం మంత్రి సీతక్క ఆదేశాల మేరకు కొత్తగూడ మండలంలోని గుండం గ్రామంలోని ఇందిరమ్మ లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ (ముగ్గు పోసి)పనులను ప్రారంభించారు ఈ కార్యక్రమం లో బిట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ..గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది ఏళ్లు పరిపాలన చేసినప్పటికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని కాలయాపన చేసి ఏ ఒక్కరికి కూడా ఇళు ఇచ్చిన దాఖలు లేవు ఆనాడు కాంగ్రెస్ వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వంలో ఇందిరమ్మ ఇళ్లు ప్రతి గ్రామ గ్రామాన ఇచ్చిన సంగతి విధితమే మళ్లీ మన సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి ఐదు లక్షలు లబ్ధిదారునికి ఇస్తూ.. ప్రతి గ్రామ గ్రామాన అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వంకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పంచాయ తీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క , గృహ నిర్మాణ శాఖ, రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు మరియు కాంగ్రెస్ పార్టీ మండల కమిటీకి ప్రత్యేక ధన్యవాదములు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి భవాని, లక్కాకుల రాజు, వద్ది సోమయ్య, బిట్ల నరేష్, లక్కాకుల మంజుల, తోట మాధవులు, ఎం వెంకన్న,వి రామ్మూర్తి, బి శ్రీను, పి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు నిర్ణయం



**తొలి సమయం నెల్లికుదురు : జులై 12**
ఈరోజు మధ్యాహ్నం నెల్లికుదురు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మన ప్రభుత్వం క్యాబినెట్ లో స్థానిక సంస్థల ఎన్నికలలో బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు, సామాజిక న్యాయం కోసం రిజర్వేషన్లు అనే అంశానికి ముందడుగు వేసి అందరిని తట్టి లేపిన ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ గారికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి, టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ గారికి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారికి, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ గారికి మంత్రి వర్గానికి ధన్యవాదాలు తెలిపిన మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి గారు, నెల్లికుదురు మండల కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ గారు మాజీ జెడ్పిటిసి హెచ్ వెంకటేశ్వర్లు గారు మాజీ సర్పంచ్ వనబోజు వెంకటేశ్వర్లు గారు మరియు వారితో పాటు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు,సీనియర్ నాయకులు, కార్యకర్తలు, బీసీ నేతలు, ఈ కార్యక్రమంలో పాల్గొని వాళ్ళ ఆనందాన్ని వ్యక్తం చేశారు...

# క్యాబినెట్ నిర్ణయం అభినందనీయం: జాజుల



**పంజాగుట్ట, జూలై 11:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఆర్డినెన్స్ ద్వారా చట్ట సవరణ చేయాలన్న రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయం అభినందనీయమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందరం గణేష్ చారి,పూలే జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ చిన్న శ్రీశైలం యాదవ్, బీసీ-ఏ కులాల అధ్యక్షుడు ఎం.భాగయ్యతో కలిసి ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేషగౌడ్, బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకాటి శ్రీహరి, ఇతర క్యాబినెట్ మంత్రులకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం తమ డిమాండ్‌ను గౌరవించి రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి.. గవర్నర్ ద్వారా ఏప్రిల్ 11న రాష్ట్రపతికి పంపించిందన్నారు. మూడు నెలలు గడిచినా కేంద్ర ప్రభుత్వం కనీసం స్పందించలేదని విమర్శించారు. బీసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్ల పెంపునకు అన్ని పార్టీలు సహకరించాలని, అడ్డుకోవాలని చూస్తే ఎవర్నీ వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.

# స్టాండింగ్ కమిటీలో రిపోర్టర్లపై చర్చ కంటే సమస్యలపై చర్చిస్తే బాగుండేది

**జిహెచ్ఎంసి పరిధిలో భారీగా పెరుగుతున్న అక్రమ నిర్మాణాల వార్తలను తట్టుకోలేకనే ఆరోపణలు**

**ఒక్కొక్క కార్పొరేటర్ అక్రమ నిర్మాణాలపై కోట్లకు పడగలెత్తలేదా.?**

**గత ప్రభుత్వ అవినీతి కప్పిపుచ్చుకోవడానికే కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రిపోర్టర్లపై ఆరోపణలు**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు దూరం పెంచడానికి కొంతమంది ప్రజాప్రతినిధుల కుట్రనా.?**

**అక్రమ నిర్మాణాలపై డిప్యూటీ జోనల్ కమిషనర్ల నిర్లక్ష్యంతో కోట్ల నష్టం**

**మున్సిపల్ శాఖ సక్రమంగా నిర్వహిస్తే రాష్ట్ర బడ్జెట్ కు సరిపోయేంత నిధులు**

**తొలిసమయం, హైదరాబాద్ జులై 11 :** జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యులు రిపోర్టర్లపై చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా మారాయని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌటి రామకృష్ణ పేర్కొన్నారు. నకిలీ రిపోర్టర్లు ఒరిజినల్ రిపోర్టర్లు ఎలా ఉంటారు జిహెచ్ఎంసి స్టాండింగ్ సభ్యులు తెలపాలని సూచించారు. ఒక సంస్థలో పనిచేస్తున్న అందరి రిపోర్టర్లకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన కొంతమందికి ఇచ్చి చాలామందికి ఇవ్వకుండా పెద్దపెద్ద మీడియా సంస్థలు పనిచేస్తున్న రిపోర్టర్లు నకిలీ ఎలా అవుతారు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు మేయర్ తెలపాలని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నుండి జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న కార్పొరేటర్లు అదే ప్రజాప్రతినిధులు అనేక అవినీతి ఆక్రమాలకు పాల్పడుతూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తూ కోట్లలో సంపాదించిన విషయంపై స్టాండింగ్ కౌన్సిల్లో చర్చిస్తే బాగుండేదని నా డివిజన్లో ఎన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అన్ని అక్రమ నిర్మాణాలు ప్రోత్సహించిన అని గొప్పలు చెప్పుకుంటే దానిపై చర్చ జరిగి ఉంటే బాగుండేది కానీ వాళ్ళ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్న జర్నలిస్టులపై కక్ష సాధింపులు చేస్తూ రేవంత్ సర్కార్కు చెడ్డపేరు తీసుకొస్తున్న జిహెచ్ఎంసి కార్పొరేటర్ల పై జర్నలిస్టులు కచ్చితంగా వార్తలు రాయాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టులు అంటేనే ప్రజల పక్షాన అని ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి పాలకుల దృష్టికి తీసుకువెళ్లే వారదులు అన్న విషయం అధికారులు పాలకులు మర్చిపోవడం సిగ్గుచేటు అన్నారు. ఎన్నికల సమయంలో మీ వార్తలు కవర్ చేయడానికి అందరూ రిపోర్టర్లు కావాలి. మీ అవినీతి అక్రమాలను బయటకు తీస్తున్నందుకు ఇప్పుడు నకిలీ ఒరిజినల్ రిపోర్టర్ లంటూ పేర్లు పెట్టడం మీకే సాధ్యమని గౌటి రామకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. కొన్ని ఆర్ఎన్ఐ లేని పత్రికల రిపోర్టర్లు, యూట్యూబ్ ఛానల్ పేర్లతో అక్రమ నిర్మాణ దారులను వేధిస్తున్న విషయం నిజమేనని అలాంటి వారిపై చర్యలు తీసుకోవాలి దానిని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం ఎప్పటికీ ప్రోత్సహించదని తెలిపారు. కానీ మీడియా పేరుతో అందరిని ఒకే గుడికి కింద చూడడం ఎంతవరకు సమంజసమని ప్రతి డివిజన్లో ప్రజల సమస్యలపై వార్తలు రాస్తే ఒక్క కార్పొరేటర్ కూడా ప్రజలలో తిరగలేదని కేవలం రిపోర్టర్లు ఎవరిని ఇబ్బందులకు గురి చేయకూడదన్న సదుద్దేశంతో ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యాన్ని రాయడం లేదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇప్పుడు ఉన్న కార్పొరేటర్ల పై జర్నలిస్టులందరూ వాస్తవాలు రాస్తే రాబోయే ఎలక్షన్లలో ఒక్క కార్పొరేటర్ డిపాజిట్ కూడా రాదని రిపోర్టర్లను చులకన చేస్తూ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుల సమావేశంలో చర్చించడం కాలం వృధా తప్ప ఇంకేమీ లేదన్నారు. జిహెచ్ఎంసి కార్పొరేషన్ పరిధిలో ఒక్కొక్క కార్పొరేటర్ కోట్లకు పరిగెత్తారని అదే జిహెచ్ఎంసి కి ఆదాయం తెచ్చిపెట్టే విధంగా ఒక్క కార్పొరేటర్ కూడా తన కర్తవ్యాన్ని నిర్వహించలేదని పేర్కొన్నారు. మున్సిపల్ శాఖ ఆదాయం కరెక్ట్ గా చేస్తే మన రాష్ట్ర బడ్జెట్ అంత ఉంటుందని అంత ఆదాయాన్ని పక్కదారి పట్టిస్తుంది ప్రజా ప్రతినిధులు అధికారులే అన్నారు. డిప్యూటీ కమిషనర్లు జోనల్ కమిషనర్ల అవినీతితోనే జిహెచ్ఎంసి పరిధిలో అక్రమ నిర్మాణాలు భారీగా వెలుస్తున్నాయ న్నారు, జిహెచ్ఎంసి విజిలెన్స్ విభాగం ఉండి కూడా నిరుప యోగమే అన్నారు, కావాలంటే దానిపై చర్చ పెట్టాలని గౌటి రామకృష్ణ సూచించారు. జిహెచ్ ఎంసి రోడ్ల మరమ్మత్తులు, వీధి దీపాలు, మొక్కల పెంపకాలు, పార్కుల నిర్వహణ, ఫుట్ పాత్ ల ఆక్రమ ణ ఇలాంటి అనేక సమస్యలు ఉన్నాయి, వాటిపై స్టాండింగ్ కమిటీ సభ్యులు చర్చలు జరపరు, సమస్యలు తీర్చరు కానీ రిపోర్టర్ల పై చర్చలు పేరుతో రిపోర్టర్ల మనోభావాలను దెబ్బతీయ డాన్ని తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండిస్తుందన్నారు.

**గత ప్రభుత్వ కార్పొరేటర్లే రిపోర్టర్లపై ఆరోపణలకు ముఖ్య కారణం**

గత ప్రభుత్వంలో చేసిన అక్రమాలను కప్పిపుచ్చుకోవడానికి ఇప్పుడు మీడియాపై రేవంత్ రెడ్డి సర్కార్ లో రిపోర్టర్లను చులకన చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి రిపోర్టర్లకు మధ్య దూరాన్ని పెంచడానికి కొంతమంది కార్పొరేటర్లు ఇలా చేయడం జరుగుతుందని, అవినీతి చేసింది గత ప్రభుత్వంలో, రిపోర్టర్ల పై ఆంక్షలు పెట్టేది కాంగ్రెస్ ప్రభుత్వంలోనా.? ఇది కేవలం రేవంత్ సర్కారుపై జరుగుతున్న రాజకీయ కుట్రగా గౌటి రామకృష్ణ పేర్కొన్నారు.